# 9. s-బ్లాకు మూలకాలు

## స్టడీ నోట్స్

| IA | |
|---|---|
| H | IIA |
| Li | Be |
| Na | Mg |
| K | Ca |
| Rb | Sr |
| Cs | Ba |
| Fr | Ra |

**1.1** **క్షార లోహాలు :** IA గ్రూపు (లిథియం(Li), సోడియం(Na), పొటాషియం(K), రుబిడియం(Rb), సీజియం(Cs) మరియు ఫ్రాన్షియం(Fr).

**1.2** **క్షార మృత్తిక లోహాలు:** IIA గ్రూపు [బెరీలియం(Be), మెగ్నీషియం(Mg), కాల్షియం(Ca), స్ట్రాన్షియం(Sr), బేరియం(Ba), రేడియం(Ra)].

**క్షార లోహాలు:**

**2.1** IA గ్రూపు మూలకాల సాధారణ ఎలక్ట్రాన్ విన్యాసం $ns^1$. ఇవి +1 ఆక్సీకరణ స్థితిని చూపును.

**2.2** ఫ్రాన్షియం ఒక ప్రత్యేకమైన మూలకం. Fr ఒక రేడియోధార్మిక మూలకం.

**2.3** క్షారలోహాలలో అత్యంత లభ్యత గల మూలకం సోడియం(Na) మరియు అరుదుగా దొరికే మూలకం ఫ్రాన్షియం.

**2.4** క్షారలోహాలు అత్యంత చురుకైనవి.

**2.5** క్షారలోహాలు అత్యంత ధన విద్యుదాత్మకత కలవి కాబట్టి మంచి క్షయకరణులు.

**2.6** క్షారలోహాల హైడ్రాక్సైడ్‌లు నీటిలో కరుగుతాయి. మరియు ఇవి క్షారద్రావణాలు.

**2.7** క్షారలోహాలు సాధారణంగా అయానిక సమ్మేళనాలను ఏర్పరుస్తాయి.

**3.1** కాస్ట్నర్స్ విధానంలో NaOH ను విద్యుద్విశ్లేషణ జరిపి సోడియం (Na) ను తయారుచేస్తారు.

**3.2** డౌన్స్ విధానంలో NaCl ను విద్యుద్విశ్లేషణ జరిపి సోడియం(Na) ను తయారుచేయవచ్చు.

**4.1** సోడియం హైడ్రాక్సైడ్ (NaOH) ను 'కాస్టిక్ సోడా' అని కూడా అంటారు.

**4.2** "నెల్సన్ విధానం" మరియు కాస్ట్నర్ – కెల్నర్ విధానంలో NaOH ను తయారుచేయవచ్చు.

**5.1** అనార్ద్ర $Na_2CO_3$ ను "సోడాయాష్" లేదా "సోడాభస్మం" అని కూడా అంటారు. దీనిని సోడా–సాల్వే అమ్మోనియా పద్ధతిలో తయారుచేస్తారు.

**5.2** $Na_2CO_3\ 10H_2O$ ను "వాషింగ్ సోడా" అని అంటారు.

**5.3** $NaHCO_3$ ను "బేకింగ్ సోడా" అని అంటారు.

**క్షార మృత్తిక లోహాలు :**

**6.1** IIA గ్రూపు మూలకాల సాధారణ ఎలక్ట్రాన్ విన్యాసం $ns^2$. ఇది +2 ఆక్సీకరణ స్థితిని చూపుతుంది.

**6.2** రేడియం (Ra) అనేది రేడియోధార్మికత గల మూలకం.

**6.3** క్షార లోహాల కన్నా క్షారమృత్తిక లోహాలకు ధన విద్యుదాత్మకత స్వభావం తక్కువగా ఉంటుంది.

**6.4** క్షార మృత్తిక లోహాలు(Be తప్ప) అయానిక సమ్మేళనాలను ఏర్పరుస్తాయి. Be సంయోజనీయ సమ్మేళనాలను ఏర్పరుచును.

**6.5** క్షార మృత్తిక లోహాలు చాలా చురుకైనవి.

**6.6** క్షార మృత్తిక లోహాలు, క్షార లోహాల కన్నా ధృడమైనవి.

**6.7** క్షార మృత్తిక లోహాలు మంచి ఉష్ణ విద్యుద్వాహకాలు.

**7.1** $MgCl_2$ ను విద్యుద్విశ్లేషణ జరిపి Mg ను సంగ్రహిస్తారు.

**7.2** 'ఆల్కైల్ మెగ్నీషియం హాలైడ్' లను గ్రిగ్నార్డ్ కారకం అని అంటారు.

**7.3** మెగ్నీషియం సల్ఫేట్ హెప్టా హైడ్రేట్ ($MgSO_4 .\ 7H_2O$) ను 'ఎప్సమ్ లవణం' అని అంటారు.

**8.1** తడిసున్నం, ఇసుక మరియు నీరుల మిశ్రమాన్ని మోర్టార్ అంటారు.

**8.2** 1 భాగం తడిసున్నం, 3 భాగాలు ఇసుక మరియు నీరుల మిశ్రమాన్ని 'లైమ్ మోర్టార్' అని అంటారు.

**9.1** కాల్షియం సల్ఫేట్ డై హైడ్రేట్ $CaSO_4 .\ 2H_2O$ ను జిప్సమ్ అంటారు.

**9.2** కాల్షియం సల్ఫేట్ సెమీ హైడ్రేట్ $CaSO_4 .\ (1/2)\ H_2O$ ను 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్' అంటారు.

BABY BULLET-Q